"ఏమేవ్! ఓ సారిలా రా.

గుమ్మంలో నిలబడే గట్టిగా పిలిచారు రామనాథంగారు.

పెళ్ళినాడు...

మంగా నాగభూషణరావు

వంటింట్లో పనిచేస్తున్న శాంతమ్మ తడిగా ఉన్న చేతిని కొంగుకు తుడుచుకుంటూ ఎదురుగా వచ్చింది.

"ఏమిటండీ ఆ గావుకేకలు! కొంపలంటుకొన్నట్లు!" పనిలో ఉన్నప్పుడు పిలిస్తే చికాకేస్తుందామెకు.

"విశాఖపట్నం పెళ్లివారు మన రేఖను చూడ్డానికి రేపు సాయంత్రం వస్తారట ఉత్తరం రాసారు!"

ప్రక్క గదిలో పత్రిక సీరియల్ సీరియస్‌గా చదువుతున్న రేఖకు నాన్నగారి మాటలు స్పష్టంగా వినిపించాయ్. కథ మరి నడువలేదు. పుస్తకాన్ని టేబుల్‌పై విసిరి కుతూహలంగా వారి మాటలు వింటోంది. రామనాథంగారు కాబోయే వియ్యాల వారి వివరాలు వివరిస్తున్నారు.

పెళ్లికొడుకు పేరు మాధవరావు బి కాం. ప్యాసయ్యాడు. షిప్పింగ్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. జీతం నాలుగొందలు. ఒక్కడే కొడుకట, తండ్రి లేడట. తల్లి మేనమామ యింట్లో ఉంటున్నదట. పెళ్లికొడుకుకు సిగరెట్లు తాగడం, కిళ్లీ వేయటం, డ్రింక్స్ (బ్రాందీ) తీసుకోవటం మొదలయిన అలవాట్లు లేవట.

దానికి శాంతమ్మ సంబరంగా "పోనిండి! రేఖ అదృష్టవంతురాలు! పైగా చెడు అలవాట్లు లేవంటున్నారు!" సంతృప్తినీ సంతోషాన్ని వ్యక్తం చేస్తోంది. (ముఖ్యంగా మూడవ అలవాటులేదని ఆమె ఆనందం)

కొద్ది నిమిషాలు రేఖ ఊహాలోకంలో విహరించింది. తనకు కాబోయే భర్తను సుకుమారుడిగానూ, సుందరరూపిగాను ఊహించుకొంది. కానీ వెంటనే గగుర్పాటు పొందింది. తన జీవితంలో మొట్టమొదటిసారిగా పెళ్లి చూపులు. ఏమేమి ప్రశ్నలు వేస్తారో! తను అతనికి నచ్చుతానో లేదో! అన్న అనుమానం వచ్చి భయకంపితురాలైంది. నిజానికి రేఖ అందమైన పిల్లే! అయినా అలా అనిపించింది. ఓసారి లేచి అద్దంలో మోహం చూసుకుంది.

ఇంతలో తండ్రి గదిలో ప్రవేశించడం గమనించింది అద్దంలో నుంచే...సిగ్గుతో తల వంచుకొంది. ఏదో అర్జంటు పనున్నట్లు పెరట్లోకి తుర్రుమంది. తండ్రివైపు చూడకుండా....

పెరట్లో తల్లి పక్కవాటాలో నున్న పిన్నిగారితో చెప్పేస్తోంది. పెళ్లివారి విషయం... వారి అంతస్తు, హోదా ఏకరువు పెడుతోంది.

"అయితే రేఖ త్వరలోనే పెళ్లికూతురవుతుందన్న మాట!" అంది ఆమె రేఖ వైపు పట్టి పట్టి చూస్తూ...

కానీ శాంతమ్మగారి ధోరణి శాంతమ్మగారిదే.

"పెళ్లికొడుక్కి ఏమీ చెడు అలవాట్లు లేవట అక్కయ్యగారూ! కనీసం కిళ్లీకూడా వేసుకోట్ట!"......

"నిజంగా రేఖ అదృష్టవంతురాలు అక్కయ్యగారూ!" మెచ్చుకొంటోంది ఆమె మాటలు కలుపుతూ!

ఇక అక్కడ కూడా వుండలేకపోయింది రేఖ. ఏదో చెప్పలేని అనుభూతి, సిగ్గు ముంచుకొచ్చింది.

పెళ్లివారు వచ్చేరోజు! హడావిడి ఎక్కువయింది. ఇంటిని ముచ్చటగా అలంకరిం



సముద్ర జంతువుల భాష

పసిఫిక్ సముద్ర మత్స్య పరిశ్రమ, సముద్ర శాస్త్ర పరిశోధన సంస్థ వారు సముద్ర ధ్వనుల భాండారాన్ని సేకరించేరు. డాల్ఫిన్‌లు, స్పెరమ్ తిమింగిలాలు, టన్నీ చేపల సంభాషణలు, ప్లెయిస్, గూని సాల్మన్, హెరింగ్, సముద్రపు ముళ్ళ పంది, మొలుస్కుల ధ్వనులు టేపులమీద రికార్డు చేయబడినాయి. సముద్ర జంతువుల్లో ఒకదానితో ఒకటి మాట్లాడుకోవడం ఎంతగా అవసరముంటుందో శాస్త్రవేత్తలు తెలుసుకోడానికి యీ టేపులు సాయపడతాయి.

చారు. ఫర్నిచరును అందంగా సర్దారు. పక్కింటి పిన్నిగారి సహాయం కోరింది. శాంతమ్మ... మధ్యాహ్నం రెండయేసరికి పెళ్ళివారొచ్చారు. పెళ్ళికొడుకు, పెళ్ళికొడుకు తల్లి, మేనమామ మొత్తం ముగ్గురువచ్చారు. పెళ్ళికొడుకు మేనమామ మిలటరీ రిటర్నడ్ మిలటరీలో తనుచేసిన ఘనకార్యాలు, సాహసాలు ఏకరువు పెట్టేస్తున్నాడు. తరువాత చుట్టరికాలలోనికి దిగాడు తను బంధువులు ఎక్కడెక్కడ ఉన్నారో, ఎక్కడెక్కడ ఉద్యోగాలు చేస్తున్నారో చెప్పసాగారు. రేఖ తండ్రి ఔరా! అన్నట్లు ఊకొడుతున్నారు.

రేఖకు పెళ్ళికొడుకును చూపించింది కిటికీ సందులోంచి పక్కింటి పిన్నిగారు సిగ్గు నటిస్తూనే చూపింది. బాగానే వున్నాడనుకొంది రేఖ.

పెళ్ళిచూపులు ఏర్పాటు చేశారు. కుడంచుకొని చాపమీద కూర్చొంది రేఖ... పెళ్ళికుమారుని మేనమామ, రేఖ తండ్రి యేవేవో విషయములు మాట్లాడుకొంటున్నారు...... దూరపు బంధుత్వాల్ని దగ్గరచేసుకొంటున్నారు ఎలాగో వీలు చూసుకొని పెళ్ళికొడుకును చూడాలని తహతహలాడుతోంది రేఖ...... అతడు తొడుక్కున్న టెరీకాటన్ ఫాంటూ, బూటూ మాత్రమే కనబడుతున్నాయి. ఇంకా పైకి చూడాలని కోరికే!

"ఒక్కసారి అబ్బాయిని నీవు కూడా చూడమ్మా!" అన్నారు పెళ్ళికొడుకు మేనమామ, విశ్వంగారు.

పెళ్ళినాడు

అయినా సాహసించి తలెత్తలేకపోయింది రేఖ రేఖ అన్న బిస్కట్లు తెచ్చి వాళ్ల ముందున్న టీపాయ్ మీదుంచాడు.

"డ్రింక్స్ కూడా పట్టుకు రారా! రమేష్!" పురమాయించారు రామనాధంగారు.

వెంటనే అదోలా నవ్వారు. పెళ్ళికొడుకు మేనమామ విశ్వంగారు.

అందరూ అతనివైపు చూశారు.

"మీరు డ్రింక్స్ అనగానే నాకు ప్రాణం లేచివచ్చిందనుకోండి! అస్సాం బోర్డరులో ఉన్నప్పుడు గడగడలాడించే చలి మంచు, చెట్లనుంచి ఆకులు రాలేటట్టుగా రాలేది... అలా పెగ్గుమీద పెగ్గు వేసుకొంటేనేగాని ఉండలేకపోయేవాళ్ళం" అన్నాను.

అందరూ పరీక్షగాచూశారుఆయనవైపు.

"ఏమిటలా చూస్తున్నారు... ఇప్పుడా అలవాటు పూర్తిగా తగ్గించేశాననుకోండి! వయసు నుబట్టి అలవాట్లు మార్చుకోవాలి మరి! . డాక్టరు గట్టిగా హెచ్చరించాడు కూడా. భయంవేసి మానేసాను."

"మా కుటుంబంలో అలాంటి అలవాట్లు ఎవరికీ లేవు సుమండీ ముఖ్యంగా మీ కాబోయే అల్లుడు కిళ్లీకూడా నమలడు" అన్నారు.

తృప్తిగా చూశారంతా పెళ్ళికొడుకువైపు. అప్రయత్నంగా తలెత్తింది రేఖ, అతనుకూడా తన వైపే చూస్తుండడంతో చూపులు అనుకోకుండా కలసిపోయాయ్. సిగ్గుతో వెంటనే తల దించుకొంది!

* * *

"రేఖా! పిలిచాడు మాధవరావు మంచం మీద కూర్చొంటూ. రేఖ పలకలేదు ... తల వంచుకొని దూరంగా నిలబడింది...

"రేఖా" మరలా పిలిచాడు లాలనగా.

"... ... ..."

"ఏమిటి కొంపతీసి మూగదానివా ?"

తలెత్తింది! కాదన్నట్లు అడ్డంగా తిప్పింది.

"అయితే మొదటిరాత్రి యిలా మౌనంగానూ, విరహంతోనూ గడపాల్సిందేనా" అని దగ్గరగా వెళ్లి చెంపలను తాకాడు...

అనిర్వచనీయమైన అనుభూతిని పొందింది.

'ఏమి మాట్లాడమంటారు ?" అంది

వేయి వీణలు మీటినట్లయింది మాధవరావుకి.

"హమ్మయ్య! మూగదాననుకొని హడలి చచ్చా!" అన్నాడు గమ్మత్తుగా భుజాలెగరవేస్తూ. చెయ్యి పట్టుకొని మంచం దగ్గరకు తీసుకొని వెళ్లాడు... మంచంమీద కూర్చొని "కూర్చో" అన్నాడు

"అయితే మీరు ఏమీ తీసుకోరా ?" అడిగింది.

"అంటే ?" అన్నాడు అర్థంగాక. ప్రక్కనే ఉన్న టేబులువైపు చూపించింది...

"చంపావ్ !" అన్నాడు.

"అంటే ? "

"తీసుకోరా! అంటే మా మిలటరీ మామయ్యలా ఏమైనా డ్రింక్స్ తీసుకొంటారా అని అడుగుతున్నావేమో అని హడలి చచ్చా"

"మీ కలాంటి అలవాట్లు లేవటగా !" ఓరగా చూస్తూ అడిగింది ఆపిల్ ముక్కలు అందిస్తూ ... ఓ ముక్క కొరికి అందించాడు .. సిగ్గుతో అందుకొంది

'పోనీ పాలైనా తాగుతారా?"

"అహా! నిరభ్యంతరంగా!" అంటూ పాలగ్లాసందుకొన్నాడు.

"తాగేవాళ్లంటే నాకు చచ్చేంత భయం" అంది దగ్గరగా జరుగుతూ.

"నాకు భయం మాత్రం లేదు సుమా, ఎందుచేతనంటే నా ఫ్రెండ్సులో చాలా మందికి అలవాటుంది !... ఇప్పుడో ఫాషన్ అయిపోయింది !" పాలగ్లాసు ఆమె నోటిదగ్గర పెట్టాడు...

"మరి తమలపాకులు, చెక్కలూ! ..."

సగంలో ఆగిపోయింది అర్థోక్తిగా.

చెక్కముక్కలు అప్పుడప్పుడు వేసుకొనే వాణ్ణి! నాకు జంట కుదిరితేగాని ఆకు, చెక్క జంటగా వేసుకోకూడదని శపథం చేశా!... ఈనాటితో ఆ శపథం తీరిపోయింది! ఆ విషయంలో నీ యిష్టం! నీ ఓపికానూ!''

ఆకులు ఢెక్కా తానే తీసాడు.

* * *

రేఖా మాధవరావులు కంపెనీ యిచ్చిన క్వార్టర్సులో కొత్త కాపురం... మాధవరావు ఉదయం పది గంటలకు భోజనంచేసి ఆఫీసు కెళ్ళి తిరిగి వచ్చేసరికి సాయంత్రం ఆరవు తుంది... ఏమీ తోచేది కాదు రేఖకు... వార పత్రికలు చదివి పారేసింది. అంతా కొత్త... ఇరుప్రక్కల క్వార్టర్సు వున్నాయి... కొత్త మొహాలు! తనకుగా వెళ్ళి పలకరించాలంటే అదోలా వుంది. పైగా కొత్త పెళ్లికూతురు ... కాలక్షేపం కష్టమనిపించింది ... ఆ రోజు ఇంటికి రాగానే అడిగింది, భర్తని...

''మీరేమో ఆఫీసు కెళ్ళిపోతున్నారు! ఏమీ తోచక చస్తున్నా!'' అంది మంచినీళ్లం దిస్తూ.

''ఆగు! వచ్చి రెండు రోజులేగాలయింది! అందరినీ పరిచయం చేస్తా'' అన్నాడు గ్లాసందుకొంటూ.

''మాధవరావుగారున్నారండీ!''

కేక వినిపించింది వీధిలోనుంచి.

మాధవరావు బయటకు వెళ్ళి చూసాడు.

''ఓ! రండి రండి! శంకరం గారు!'' ఆహ్వానించాడు మాధవరావు అవతలి వ్యక్తిని ...రేఖ వంటింట్లోకి జారుకుంది! ... చికాకుగా.

''రేఖా! కాఫీ పట్టుకురా!''

కాఫీ పట్టుకొని వెళ్లక తప్పింది కాదు! రెండు కప్పులూ టీపాయ్ మీద వుంచి దూరంగా నిలబడింది.

''రేఖా! వీరు మా ఆఫీసు అక్కౌంటెంటు! శంకరంగారు ... మనపక్క వాటాలోనే ఉంటున్నారు!'' పరిచయం చేసాడు మాధవరావు కాఫీ కప్పు తీస్తూ.

''నమస్కారం అండి!'' అంది చేయి జోడించి తడబడుతూ.

''చూడమ్మా!! నమస్కారం పెట్టుకొంటే మనుషులు, మనస్సులు చాలా దూరంగా వుండాల్సి వస్తుంది. ఇరుగు పొరుగు వాళ్లం! మీ వదిన మీ ఇంటికేవచ్చి



తన్నుతాను పరిచయం చేసుకోవాలను కుంటోంది. నీవు కొత్త పెళ్లికూతురివి కదా! మరి!...'' అని ఆగారు.

ఆయన చనువుగా మాట్లాడుతుంటే సిగ్గుపడి తప్పుకొని తిరగడం సభ్యత గాదని పించింది రేఖకు.

''ఆ! చూడు మిస్టర్ మాధవరావ్! మన ఆఫీసరు ఫారిన్ లిక్కర్సు నాలుగు తెప్పించారుట! రమ్మని కబురంపించారు ... అంటే వెళ్తున్నా! నీవు వస్తానన్నావు వెళ్దామా?''

మాధవరావు వెంటనే జవాబీయలేదు. భార్య వైపు చూసాడు ... రేఖ తల దించుకొంది. ఆమె మొఖం కనబడలేదు.

''నేను మరోసారి వస్తాసార్! మాకో చిన్న ప్రోగ్రాం వుంది. క్షమించాలి!'' అన్నాడు మాధవరావు.

''ఓ! అయామ్‌సారీ! ఐ షుడ్ నాట్ డిస్టర్బ్‌యూ! మరి నే వస్తా! వెళ్లొస్తాను చెల్లాయ్'' అంటూ వెళ్లిపోయాడు.

ఆయన వైపు చూస్తూ ఉండిపోయింది రేఖ! గాలివాన వెల్సినట్టయింది.

''ఆయన చాలా కలుపుగోరు మనిషి! కపటం ఎరగడు'' అన్నాడు మాధవరావు అతనివైపే చూస్తూ.

''ఆయన భార్యకూడా అంతేనా?'' అడిగింది కాఫీ కప్పులు తీస్తూ

''ఆ! యిద్దరూ అంతే కల్లాకపట మెరుగనివాళ్ళని ఒక్కచోట కుదిర్చాడు భగవంతుడు ...నాకు వాళ్లింటిలోనే ఎక్కువ కాలక్షేపం!''

షర్టు విప్పి హేంగర్‌కు తగిలించాడు.

రేఖ వంటగదివైపు వెళ్లిపోయింది. మాధవరావుగారు బట్టలు మార్చుకొని గదిలోనికెళ్లాడు, రేఖ ఎంతకూ రాకపోవడంతో. రేఖ గదిలో కనబడలేదు. పెరట్లోకివెళ్లాడు. కొళాయి దగ్గరున్న సిమెంటు బెంచీమీద కూర్చొని సీరియస్‌గా వుంది! అంతలోనే ఆమె అలా ఎందుకు అయిపోయిందో మాధవరావుకు అవగాహన కాలేదు......

''ఇక్కడేం చేస్తున్నావ్?'' అంటూ సమీపించి చుబుకం మీద చెయివేసి మొహం ఎత్తాడు... కన్నీరు కారుస్తోంది!

''ఏమిటి రేఖా! ఏడుస్తున్నావా?'' అయోమయంగా అడిగాడు.

''ఏమండీ! ఒక్క విషయం అడుగుతాను నిజం చెప్పండి!'' ఏడుపు దిగమింగుకుంటూ అడిగింది.

''అంటే ఇప్పటివరకూ నేను చెప్పినవన్నీ అబద్ధాలేనా?'' ఎదురు ప్రశ్న వేశాడు.

''అదికాదు. నే నడగబోయేదానికి అబద్ధం చెప్పాల్సిన అగత్యం వస్తుందేమోనని భయం''

''నిస్సందేహంగా అడుగు'' అన్నాడు ఆమె పక్కనే సర్దుకొని కూర్చొంటూ ...

''మీకు త్రాగుడు అలవాటు లేదా?''

''చంపావ్ పో! అదా నీ భయం!'' తేలిగ్గా కొట్టిపారేసి నవ్వాడు.

''జవాబు చెప్పారు కాదు!'' సీరియస్‌గానే అడిగింది......

''లేదు! రేఖా! నీకాభయం అక్కరలేదు! ఇదివరకు ఎప్పుడూ చవిచూడలేదు! ఇక ముందు కూడా అలా జరగదు'' చేయి పట్టుకుని హామీ యిచ్చాడు.

చక్రాలు నడుస్తాయి

రష్యాలో లెనిన్‌గ్రాడ్ మెకానికల్ విద్యా సంస్థకు చెందిన ఇంజనీర్లు ఎం. ఎం. గార్బెషోక్, వి రమనోవ్‌లు నడిచే చక్రాలను డిజైన్ చేశారు. ఈ పరికరాన్ని అమర్చిన వాహనం జారుడు ప్రదేశాలలోనూ, అస్థిరము లయిన నేలమీదా సులభంగా ప్రయాణిస్తుంది. రోడ్డుమీద కష్టమైన ప్రదేశం వచ్చేసరికి చక్రాలు తిరగడం మానేస్తాయి. ఆ ప్రదేశాన్ని వాహనం నడిచి దాటేస్తుంది.

"మరి మీ ఎక్కవుంటెంటు అలా ఏందు కడిగాడు."

"ఏమని"

"నీవూ వస్తానన్నావు వస్తావా అని!"

"ఓహ్ అదా!... శంకరాన్కి బాస్ దగ్గర చనువు ఎక్కువ ... అదీ కాకుండా బార్సుకుకూడా కలసి వెళ్తూ ఉంటారు... కనుక స్నేహం ఎక్కువ. నాకా మధ్య ప్రమోషన్ ఇస్తానన్నారు. ఆ విషయం అడుగుతానన్నాడు. నేను వస్తానన్నాను. కానీ ఎందుకో ఈ రోజు వెళ్లబుద్ధి కాలేదు! వెళ్లలేదు! ఇంకా నయం! వెళ్లి ఉంటే నీ అనుమానం ధృవపడి మహా వృక్షమైపోయి ఉండేది!"

చేయి పట్టుకొని లేవదీసాడు...

సంతృప్తిగా లేచింది రేఖ.

*   *   *

మర్నాడు ఎక్కవుంటెంటు శంకరమే భార్యా సమేతంగా వచ్చేసాడు ... శంకరం భార్య లలితకూడా శంకరంలానే కలుపుగోరు మనిషి!... మంచి కంపెనియే అనుకొంది రేఖ! రేఖను తీరుబడిగా ఉన్నప్పుడు, ఏమీ తోచనప్పుడు, తప్పకుండా వస్తుండమని చెప్పింది లలిత... మర్నాడు మధ్యాహ్నం లలిత యింటికి వెళ్లింది రేఖ. లలితకు ఇద్దరు పిల్లలు... కాన్వెంటులో చదువులు! పుదయం పోయి సాయంత్రం వస్తారు!... ఇల్లు అంతా శుభ్రంగా ఉంది. ఫర్నిచర్ బాగా సర్ది ఉంది... చాలా బావుందని అనుకొంది మనసులో రేఖ.

"ఏమండీ! ఇలాంటి సీసాలు చాలా ఉన్నట్లున్నాయి మా కొకటి యిద్దురూ!" అడిగింది చేతిలోకి ఓ ఖాళీ సీసా తీసుకుని.

"అలాంటి సీసాలకు మాకేమీ కొదువ లేదు వదినగారూ! కావలిస్తే ఒకటి కాదు రెండు తీసుకెళ్లండి, అది సరే! యిలాంటి సీసాలు మీ యింట్లో ఒకటీ లేదా?" ఆశ్చర్యంగా అడిగింది లలిత.

"అసలివేం సీసాలండి?" అమాయకంగా అడిగింది రేఖ.

"ఇవి బ్రాందీ సీసాలు!" అంది తేలిగ్గా.

షాక్ తిన్నట్లయింది రేఖ.

"మాధవరావుగారికి ఇలాంటి అలవాట్లు లేవని మీతో చెప్పారా?"

"అంటే! ఆయన తాగుతారా?"

"అహా! నాకు తెలియదనుకోండి! మరి మా వారూ మీవారూ ఫ్రండ్స్ కదా! సహవాస దోషం తగలకుండా ఉంటుందా అని అడుగుతున్నాను. వారి ఆఫీసులో నెలకు ఒక్కసారి అయినా పార్టీ ఉంటుందట! అలాంటి పార్టీలలో డ్రింక్స్ తప్పనిసరిగా ఉంటాయట. డ్రింక్స్ లేకపోతే అసలు పార్టీయే కాదట, మా వారు అప్పుడప్పుడు అంటూ వుంటారు."

ఇహ వినలేకపోయింది రేఖ! ...

"మరలావస్తానండీ! మరచిపోయా! స్టౌమీద పాలుపెట్టి వచ్చేసాను" అంటూ బయటకు వచ్చేసింది.

*   *   *

"ఏమండీ నిజంగా చెప్పండి! మీకు "ఆ" అలవాటు లేదా?" ... ఏడుస్తూ అడిగింది.

"ఏమిటి రేఖా! నీ పిచ్చి! అనుమానం జబ్బు బాగా పట్టినట్టుంది! ... తాగే వాళ్లంటే ఎందుకంత భయం"...

"భయంకాదు అసహ్యం!"

"నీకా భయం అక్కర్లేదు! అసహ్యం అసలే వద్దు! నేను చెబుతున్నాగా!

క్రమశిక్షణే
ప్రగతికి దగ్గరదారి

నా కలాంటి ఫ్రండ్సు చాలా మంది వున్నారు ... అయినా నేను ఎప్పుడూ రుచి కూడా ఎరుగను నీ మీద ఒట్టు వేయమంటావా?"

"ఒద్దులెండి! నాకా నమ్మక ముంది!" అంది సంతృప్తిగా.

మరుసటి రోజు ఆఫీసుకెళ్తూ

"రేఖా! ఈ రోజు రాత్రి ఆలస్యంగా వస్తాను. ఆఫీసులో పార్టీ వుంది... నాకోసం చూడకుండా భోంచేసి పడుకో!"

"వేగంగా రావాలి సుమండీ!...... నిద్ర పోకుండా మీ కోసం ఎదురు చూస్తూ కూర్చొంటాను!"

*   *   *

రాత్రి ఏడుగంటలయింది. ఆకలవుతున్నది గాని తినబుద్ది కాలేదు. అయినా ఎనిమిది గంటలవరకూ చూసింది. ఇంకా మాధవరావు రాలేదు. అప్పుడులేచి భోజనమయిందనిపించుకొని వచ్చి పడుకొంది.

రాత్రి తొమ్మిది గంటలయింది. యింకా నిద్ర రాలేదు. మాధవరావు రాలేదు. రేఖకు భయం అధిక మవసాగింది. ఆ భయంతోనే మగతగా నిద్రపోయింది.

మంచి నిద్రలో ఉండగా తలుపు చప్పుడయింది. ఖంగారుగా రేఖ లేచి తలుపు తీసి చూసింది. బయట నిలబడ్డ మనిషిని చూసి ముందు భయం వేసినా ధైర్యం చిక్కబట్టుకొని.

"ఎవరు? ఏం కావాలి?" అని అడిగింది.

"బాబుగారు!... అంటూ నసిగాడు అవతల మనిషి.

"బాబుగారు లేరు!" అని చెప్పి తలుపు వేయబోయింది.

"బాబుగారికోసం రాలేదమ్మా! ఆయన రిక్షాలో వున్నారు!" అన్నాడు.

"ఎక్కడా! రిక్షాలోనా!" అంటూ ఆశ్చర్యంగా వేయబోయిన తలుపును తీసింది.

"మీరుకూడా వస్తే తోడుబెట్టుకొని తీసుకు రావొచ్చు! కొంచెం నిషాలో వున్నట్లున్నారు." అన్నాడు.

ఆ మాట వింటూనే రేఖ తల తిరిగిపోయింది. అయినా కర్తవ్యం గుర్తుకువచ్చి బయట రిక్షాలో ఉన్న మాధవరావును అతి కష్టంమీద ఇంటిలోనికి చేర్చగలిగారిద్దరూ.

అతనిని మంచం మీద పడుకొండబెట్టి తలుపు వేయటానికి వచ్చింది. బయట ఇంకా అక్కడే నిలబడ్డ రిక్షావాడ్ని చూసి.

"ఇంకా నిలుచుకున్నావేం?" అని అడిగింది.

"డబ్బులిప్పించండమ్మా!" అడిగాడు.

అతనికి ఇవ్వవలసిన డబ్బు యిచ్చి పంపించి తలుపులు మూసింది. "ఇదంతా కలా! నిజమా!" అని అనుకోసాగింది. తిరిగి మాధవరావు పడుకొన్న మంచం దగ్గరకు వస్తూ అతన్ని చూసింది. ఏవేవో మాట్లాడుతున్నాడు. ఒక్కటీ తన కర్థంకాలేదు. అతను అర్థంలేని మాటలాడుతున్న కొలది రేఖకు ఏడుపు అధికమవ సాగింది. అలానే అతని గుండెపై తలపెట్టుకొని ఏడ్వసాగింది.

కొంత సేపు పోయాక ఆమె కన్నీళ్లు చూడలేని మాధవరావు.

"రేఖా!" అని సహజధోరణిలో పిలిచాడు. అదిరిపడి లేచింది రేఖ.

_ "ఏమండీ! పిలిచారా?" అతను

సామాన్యుని సఖుగుడు

పత్రికలుచూస్తే 'పండగ తగ్గింపు' ధరల ప్రకటనలే కనపడుతాయి. కొన్ని గొప్ప తగ్గింపు ధరలు. మరి కొన్ని కనీ వినీ ఎరుగని తగ్గింపు ధరలూ... పెద్ద పెద్ద ప్రకటనలు వార్తలు చదవబుద్దేయదు. యీ బట్టల ప్రకటనసలు చదువుతుంటే శ్రావణ మాసం ముందు ఆషాడ మాసం కనుక తగ్గింపుధరలంటారు. శ్రావణ మాసంలో శ్రావణమాసం కనుక పాతికనుంచి ముప్పయి శాతం తగ్గింపు ధరలు, రంజాన్‌కి, వినాయక చవితికి, దసరాకి, దీపావళికి, నాగులు చవితికి ప్రతీ పండుగకీ యీ తగ్గింపు ధరల పెద్ద పెద్ద బోర్డులు ప్రకటనలు మనకి ప్రత్యక్షమవుతూ వుంటాయి! నిజంగా యీ ప్రకటనలుచూస్తే వో వందో అరవందో అప్పో సప్పోచేసి దుకాణానికి పరిగెట్టాలనిపిస్తుంది.. అంతేనా... రిక్షాలమీద లౌడ్‌స్పీకరులు పెట్టి ధరలు తగ్గించేశాం రండహో అని చెవులు చిల్లులు పడేలా గోల... ఇక దుకాణాలముందు తోరణాలు...పెద్ద పెద్ద ద్వారబంధాలు...చేనేత వస్త్రాలనే వాడుడు. మిల్లు దుస్తులనే తొడుగుడు అని పోటీపడే బ్యానర్‌లు వీటికితోడు హైరోడ్డుమీద, నిమిషానికో లారీ క్షణానికో బస్సుపోయే పబ్లిక్ రస్తాలో నాలుగేసి లౌడ్ స్పీకర్‌లు...అందులోనుంచి "ఎత్తమంటావా... నన్ను ఎత్తుకుంటావా ?" అంటూ కత్తుల రత్తయ్యమీద జ్యోతిలక్ష్మి సవాల్‌చేసేపాటలు.. అప్టూడేట్ తారాశశాంకం రికార్డుల సెట్ పాటలూ ఇదంతీ వరస...దాండుంపతెగిరి ఎంత తగ్గింపు ధరలైతే మాత్రం ఇంతగోలెందుకండీ బాబూ... తీరా దుకాణాల్లోకి వెళ్లామా?... "కస్టమర్ కర్టసీ" అంటేనే పరువు తక్కువ అనుకునే మన పవిత్ర భారత దేశంలో నడిచి దుకాణంలోకి వెళ్లే మనల్ని చూసే దెవరు ? సరుకు చూపించేదేవరు? మనం ఏ రకం చూపించి తీయమన్నా సరే ? దాని మీద రిబేటు లేదు... కొంటా మంటే తీస్తాం అని మనకేసి కాకుండా గోడ కేసిజవాబు చెప్పేస్తారక్కడిఅమ్మడో అబ్బాయో ఎవరైన ఒకటే తీరులెండి... నాకారునెంబర్ ఏ. వి. డి., ఫైవ్‌ఫోర్ త్రీటూ, మా ఇంట్లో ఫ్రిజుడైరుంది...అల్సేషన్ కుక్కవుంది.. ఎయిర్ కండిషన్డ్ రూమూ వుందీ నాకు స్మగిల్డ్ రిస్టు వాచీ వుందీ అంటూ గట్టిగా కొసేసి—సేల్స్‌మన్ లేక సేల్స్‌గల్స్‌ని దబాయించి నాలుగు రకాలు చూద్దామనుకున్నా నోరుపెగల్దు. పెగిలినా ఆ రికార్డుల రొదలో మనం చెప్పే నిజమే ఎవరూ నమ్మరు అబద్ధాలెవరువింటారు. ఏరకం మీదా తగ్గించని వాళ్ళు మనకి అక్కరలేని రకాలమీద మాత్రం తగ్గించేస్తారు. ఈ రిడక్షన్‌కోసం అక్కర లేని ఆ గుడ్డలు ఎలా కొనుక్కొని ధరిస్తాం చెప్పండి! చౌక డిపోలు సూపర్‌బజార్‌లు, రిడక్షన్ కవుంటర్‌లూఎన్ని వున్నా ముందు మనక్కావల్సింది 'కస్టమర్ కర్టసీ'—అది లేనిచోట మనం గంటలతరబడి నిలబడి బతిమాలి ఏవస్తు

(44వ పేజీ చూడండి)

పెళ్ళినాడు

మామూలుగా మాట్లాడుతున్నాడన్న సంతోషంతో.

"అరె! ఎందుకేడుస్తున్నావ్?" అన్నాడు ఆమె ముఖం చూసి.

"ఆహా! నా బ్రతుక్కి ఏడవక ఏం చెయ్యమన్నారు. మీరు చేసిన ఘనకార్యం ఎంత గొప్పదో అని!" అంటూ మళ్లీ ఏడ్వ సాగింది.

"అబ్బబ్బ! అలా ఏడిస్తే నాకేం తెలుస్తుంది. అసలు జరిగిన విషయం చెప్పు?" అన్నాడు ఏమీ తెలియనట్లు అమాయకంగా ముఖంపెడుతూ.

అలా అమాయకంగా పెట్టిన ముఖాన్ని ఇంకోసారయితే ముద్దు పెట్టుకొనుండేది. కాని ఇప్పుడు అందుకు వ్యతిరేకంగా ఆమెకు అతనిపై కోపం వచ్చింది. "చేసిన పని చేసి ఏమీ ఎరగనట్లు ముఖం పెడుతున్నారు. అబ్బ ఎంతకయినా తగినవారు!" అని మనసులో అనుకొంది.

ఆమెకు కోపం అధికమవుతుండడం గమనించిన మాధవరావు మాట మారుస్తూ

"టైమెంతయింది?" అని అడిగాడు.

రేఖ లేచి టైము చూచి

"ఐదూనలభై" అని చెప్పింది.

అంటే తెల్లవారుతోందన్నమాట అంటూ స్వగతంగా అనుకొని

"ఈరోజు ఏం వారం!" అనడిగాడు.

రేఖ విస్తుపోతూ "ఏమిటీ! మతిగాని పోలేదుగదా. ఏం వారం అని అడుగుతున్నారేమిటి ?" అని మనసులో అనుకొని

"మంగళవారం"

"ఇది ఎన్నో సంవత్సరం?" మళ్ళీఅడిగాడు

రేఖ చిరాకుపడుతూ కోపంగా

"1975 అంతర్జాతీయ మహిళా....." అంటుండగా మాధవరావు అందుకొని

"అబ్బ కోపంలో కూడా చాలా అందంగా వుంటావుసుమ్మీ!"

దానికి రేఖ అదే ధోరణిలో

"ఇప్పుడు నా అందం మాట అలా వుంచండి. ముందు మీ అందం చూసుకోండి తెలుస్తుంది."

"అబ్బ! ఇంకా కోపం పోలేదా!" అన్నాడు మళ్లీ అమాయకంగా

"కోపమా! మీ మీదా! నా కెందుకుంటుంది? అసలు మిమ్మల్ని కోప్పడడానికి నాకసలు అధికారముంటేగా!" అంది విరక్తి చెందినట్లుగా.

"ఏమిటీ! అధికారం లేదా! ఇప్పుడేగదా అన్నావు ఇది అంతర్జాతీయ మహిళా సంవత్సరమని. అంటే స్త్రీలకు కూడా పురుషుడితో సమానహక్కు ఉండాలనేకదా నీ అభిప్రాయం! అటువంటప్పుడు నీకు అధికారమెందు కుండదు"

విరక్తి ధోరణిలోనె మాట్లాడుతూ రేఖ "అందరూ నోటితో మాట్లాడేవారేనండీ ఆచరణలో పెటేది బహు తక్కువ" అంది.

ఆమె ధోరణి తర్కంలోనికి దిగుతుంటే ఇక లాభంలేదనుకొని.

"ఇది 1975 వ సంవత్సరం కదూ!" అన్నాడు మళ్లీ.

రేఖ దానికి జవాబియ్యలేదు.

"తారీఖెంత ?"

"ముప్పయిఒకటి" అని జవాబిచ్చింది.

"ఏమండోయ్ శ్రీమతిగారు మీరింకా ముప్పయిఒకటిలోనే ఉన్నారా! అది నిన్నటి తారీఖు ఇప్పుడు తెల్లవారింది. అంటే ఈ రోజు తారీఖు ఒకటి తెలిసిందా!"

దానికి రేఖ ఒక నిమిషం ఆలోచించి హఠాత్తుగా "అంటే!"

"అంటే? ఏమిటి" అన్నాడు ఏమీ ఎరగనట్లుగా.

"అమ్మ దొంగా ఈరోజు ఏప్రెల్ ఫస్టు కదూ! అయితే నన్ను ఏప్రిల్ ఫూల్‌ను చేశారన్నమాట" అంది అతని ముఖం దగ్గర తన ముఖం పెడుతూ.

"హమ్మయ్య! ఇప్పటి కర్ధమయిందన్నమాట! మన పెళ్లయిన మొదటి ఏప్రిల్ ఫూల్ నువ్వే అంటూ వెక్కిరించాడు" దానికి బదులుగా.

"చూడండీ! మళ్లీ సంవత్సరం ఏప్రిల్ ఫూల్ మీరే" అంటూ తనూ వెక్కిరించింది.

ఇద్దరూ హాయిగా నవ్వుకున్నారు.